వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
బుధవారం, డిసెంబరు 17, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ట్రంప్ ఖాతాలోకి మరికొన్ని దేశాలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. మరికొన్ని దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధిస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం మరో ఏడు దేశాలపై నిషేధం విధించే ఉత్తర్వులపై ఆయన సంతకాలు చేశారు. దీంతో.. మొత్తం 39 దేశాలపై ట్రంప్ ట్రావెల్ బ్యాన్ విధించినట్లయ్యింది. ట్రంప్ తాజా సంతకంతో అమెరికాలో ప్రవేశానికి నిషేధం ఉన్న దేశాల సంఖ్యను 19 నుంచి 39కి పెరిగింది. వలస విధానాలను మరింత కఠినతరం చేయాలని అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించారని ఈ సందర్భంగా వైట్‌హౌజ్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఇందుకు దేశ భద్రతనే కారణమని చెబుతోంది.

## లీకులు ఇచ్చినోళ్లు మెంటల్‌గాళ్లు

- సమావేశ వివరాలను బయటపెట్టొద్దని
- ప్రధాని మోదీ చెప్పినా పట్టించుకోలేదు
- ఆ ఎంపీలెవరో చెప్తే చర్యలు తీసుకుంటాం
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో కిషన్‌రెడ్డి
- 2036 ఒలింపిక్స్ అవకాశం భారత్‌కు దక్కేలా ప్రయత్నిస్తున్నామన్న కేంద్రమంత్రి



2లో




## రోజ్‌గార్' బిల్లుపై గరం గరం

- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త చట్టం
- లోక్‌సభలో 'వీబీ‌ఐ-జీ రామ్ జీ' బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రం
- తీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్ష సభ్యులు
- లోక్‌సభ లోపల, బయట ఆందోళనలు

2లో

## ఐదేళ్లలో 5 బిలియన్ డాలరు



- భారత్%-%జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్యం రెండు రెట్లు పెరగాలి
- భారత్‌లో ఆర్థిక వృద్ధికి అద్భుతమైన అవకాశాలున్నాయి
- పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకురావాలి
- బిజినెస్ ఫోరమ్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

## రాజకీయ రౌడీలు తయారయ్యారు... జాగ్రత్త!:



- కేసులు అధిగమించి యువతకు ఉద్యోగాలు ఇచ్చామని తెలిపిన సీఎం చంద్రబాబు
- వివేకా హత్య కేసులో జరిగిన కుట్ర వల్లే 2019లో ఓడిపోయానని వ్యాఖ్య
- రాజకీయ ముసుగులో నేరాలు చేసే రౌడీల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు సూచన
- రాష్ట్రంలో రౌడీయిజం, గంజాయిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరిక

యువతకు ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకున్నామని, న్యాయపరమైన అడ్డంకులను అధిగమించి నియామకాలు పూర్తి చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అదే సమయంలో, రాజకీయ ముసుగులో నేరాలు చేసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు ఆయన

2లో



## హైదరాబాద్‌కు ఐఐఎం మంజూరు చేయండి..

- హైదరాబాద్‌కు ఐఐఎం మంజూరు చేయాలన్న సీఎం
- కేంద్ర విద్యా మంత్రితో రేవంత్ భేటీ
- 9 కేంద్రీయ, 16 నవోదయ విద్యాలయాల డిమాండ్
- విద్యా విస్తరణకు తెలంగాణ ప్రతిపాదనలు

హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (%××వీ%) మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి

## సర్పంచులు గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి

- మధిరలో నూతన సర్పంచులకు డిప్యూటీ సీఎం సన్మానం
- గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టాలన్న భట్టి
- 2047 విజన్‌తో తెలంగాణ నిర్మాణం
- సంక్షేమం, పెట్టుబడులపై ప్రభుత్వ ఫోకస్



2లో




## మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే

- సీఎం రేవంత్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది..
- అందుకే విజయోత్సవాల పేరుతో పరోక్ష ప్రచారం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



## ఆ కానిస్టేబుల్ ఉద్యోగంతోనే మా నాన్న మాకు జీవితాన్నిచ్చారు: పవన్ కళ్యాణ్

- కొత్త కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- శాంతిభద్రతల పరిరక్షణ, మహిళల భద్రతే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- కానిస్టేబుల్‌గా మొదలైన తన తండ్రి ప్రస్థానమే తనకు స్ఫూర్తి అని వెల్లడి
- గత ప్రభుత్వ హయాంలో పెరిగిన గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలను అరికట్టాలని పిలుపు
- నియామక ప్రక్రియ పూర్తిచేసిన సీఎం చంద్రబాబు, హోంమంత్రి అనితకు అభినందనలు

## ఇళ్ల కూల్చివేతలపై సీబీఐ విచారణ జరిపించాలి..!

- విజయవాడ భవానీపురంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన
- జోజీనగర్‌లో ఇళ్లు కోల్పోయిన 42 కుటుంబాలను పరామర్శించిన జగన్
- సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే ఇళ్ల కూల్చివేత జరిగిందని ఆరోపణ
- ఈ నెల 31 వరకు స్టే ఉన్నప్పటికీ అధికార దుర్వినియోగం జరిగిందని విమర్శ
- 2.17 ఎకరాల భూమి విలువ రూ.150 కోట్లకు పైగా ఉంటుందని వెల్లడి
- భవానీపురం ఇళ్ల కూల్చివేతలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్



## ఆ కానిస్టేబుల్ ఉద్యోగంతోనే మా నాన్న మాకు జీవితాన్నిచ్చారు: పవన్ కల్యాణ్

కూటమి ప్రభుత్వం ప్రజల మానప్రాణాల సంరక్షణకు, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కొత్తగా ఎంపికైన 6,100 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు పవన్ కూడా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి తరతమ భేదాలకు తావుండదని, కొత్త కానిస్టేబుళ్లు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పవన్ తన తండ్రిని గుర్తుచేసుకుంటూ భావోద్వేగపూరిత ప్రసంగం చేశారు. “నా తండ్రి కూడా కానిస్టేబుల్‌గానే ఉద్యోగ జీవితం ప్రారంభించారు. పనిలో నిబద్ధత, ఎదగాలన్న బలమైన కాంక్షతో ప్రమోషన్లు పొంది ఏఎస్ఐ స్థాయికి చేరుకున్నారు. ఆ కానిస్టేబుల్ ఉద్యోగంతోనే మాకు జీవితాన్నిచ్చారు, చదివించారు. ఆయన విలువలతో కూడిన ప్రస్థానమే మాకు స్ఫూర్తి. మీలా ఒక కానిస్టేబుల్‌గా ప్రారంభమైన మా నాన్నగారు ఇచ్చిన స్ఫూర్తే నన్ను ఈరోజు మీ ముందు నిలబెట్టింది” అని తెలిపారు. కానిస్టేబుళ్లే పోలీస్ శాఖకు మూల స్తంభాలని, వారి ధైర్యమే శాఖకు జీవమని కొనియాడారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి శాంతిభద్రతలతోనే ముడిపడి ఉందని పవన్ కల్యాణ్ అన్నారు. “ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తమ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు రావడానికి పటిష్ఠమైన శాంతిభద్రతలే కారణమని చెప్పారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు గారు చెప్పేది కూడా ఇదే. శాంతిభద్రతలు కల్పించడంలో మీరే కీలక పాత్ర పోషించాలి” అని సూచించారు. పోలీసులు ధరించే ఖాకీ చొక్కా సమాజానికి రక్షణ కవచం లాంటిదని, దాని గౌరవాన్ని కాపాడాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయని పవన్ విమర్శించారు. క్రికెట్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ వంటివి గ్రామ స్థాయికి చేరాయని, సైబర్ మోసాలు పెరిగిపోయి అమాయకులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటిత నేరాల నియంత్రణపై కొత్త కానిస్టేబుళ్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇటీవల కొన్ని తీవ్రవాద జాడలు కూడా బయటపడుతున్నాయని, వాటిపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. 2022లో నోటిఫికేషన్ ఇచ్చి, న్యాయపరమైన చిక్కులు వస్తే గత ప్రభుత్వం పట్టించుకోలేదని, దీనివల్ల అర్హత సాధించిన అభ్యర్థులు మూడేళ్ల విలువైన సమయాన్ని కోల్పోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, హోంమంత్రి వంగలపూడి అనిత పట్టుదలతో న్యాయపరమైన అడ్డంకులను తొలగించి, నియామక ప్రక్రియను వేగంగా పూర్తి చేశామని తెలిపారు. “మీరు ప్రజలకు అండగా ఉండండి, మీకు ప్రభుత్వం అండగా ఉంటుంది” అని భరోసా ఇచ్చారు. ఈసారి ఎంపికైన వారిలో 4051 మంది ఉన్నత విద్యావంతులు, 810 మంది సాంకేతిక కోర్సులు పూర్తి చేసిన వారు ఉన్నారని, వారి నైపుణ్యాన్ని సైబర్ నేరాల నియంత్రణకు ఉపయోగించాలని సూచించారు. ఎంపికైన 5,757 మందిలో 1,062 మంది మహిళలు ఉండటం సంతోషకరమని అన్నారు. ఈ నెల 22 నుంచి వీరికి 9 నెలల పాటు కఠిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ఇళ్ల కూల్చివేతలపై సీబీఐ విచారణ జరిపించాలి..!

విజయవాడ భవానీపురంలో వైఎస్ జగన్ పర్యటించారు. భవానీపురంలోని జోజీనగర్ లో 42 ఫ్లాట్ల బాధితులను ఆయన పరామర్శించారు. భవానీపురంలో ఇటీవల ఇళ్లను కోల్పోయిన 42 కుటుంబాల తరుపున ఆయన అనేక విషయాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ పెండింగ్ లో ఉందని.. ఈనెల 31వ తేదీ వరకు 42 కుటుంబాలకు సుప్రీం కోర్టు ఊరట ఇచ్చిందన్నారు. అయితే పోలీసులు ప్రైవేట్ పార్టీకి మద్దతు తెలుపుతూ ఇళ్లను కూల్చేశారని.. 31వ తేదీ వరకు గడువు ఉన్నా అధికార దుర్వినియోగం చేసారని మండిపడ్డారు. ఇళ్లు కూల్చేసి 42 కుటుంబాలను రోడ్డుపాలు చేశారన్నారు. 2.17 ఎకరాల విలువ రూ.150కోట్లు పైగా ఉంటుందని.. 42 కుటుంబాలు 25ఏళ్లుగా ఇక్కడే ఇళ్లు కట్టుకుని ఉంటున్నాయని, వాళ్ల ఇళ్లను ధ్వంసం చేసారని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. 2016లో 1981 డేట్ తో తప్పుడు డాక్యుమెంట్లతో తప్పుడు సొసైటీ క్రియేట్ చేసారని.. 2.17 ఎకరాలు కాజేసేందుకు కుట్ర చేశారన్నారు. ఇందులో లోకేష్, కేశినేని చిన్ని, జనసేన కార్పొరేటర్ సోదరుడు ఇన్వాల్వ్ అయ్యారంటూ.. ఈ ఇళ్లకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి ఉందని తెలిపారు. బ్యాంకులు ఇళ్లు కట్టుకునేందుకు వీళ్లకు లోన్లు కూడా ఇచ్చాయని, స్థలం ఇంకొకరిదే అయితే రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని, అలాగే స్థలం ఇంకొకరిదే అయితే కరెంట్, డ్రైనేజ్ పర్మిషన్లు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. బాధితులకు న్యాయం చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదని.. ప్రైవేట్ వ్యక్తులకు మద్దతు ఇచ్చి జేసీబీలతో ఇళ్లు కూల్చేస్తారా..? స్థలం క్రమవిక్రయాలు జరిగే సమయంలో అభ్యంతరాలు ఉంటే చెప్పమని పేపర్ ప్రకటనలు కూడా ఇచ్చారన్నారు. అయితే అప్పుడు ఎవరూ అభ్యంతరాలు చెప్పలేదు. చంద్రబాబు, లోకేష్, కేశినేని చిన్ని, జనసేన కార్పొరేటర్ అంతా ఒక్కటై కుట్ర చేసారని జగన్ అన్నారు. అన్యాయంగా పేదల ఇళ్లను కూల్చేశారని.. భవానీపురంలోనే కాదు ఇలాంటి అన్యాయాలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని జగన్ తెలిపారు. లిటికేషన్ ఉన్న భూములను అధికార పార్టీ నేతలే కబ్జా చేయిస్తున్నారని.. కొన్ని చోట్ల అధికార పార్టీ వాళ్లే లిటికేషన్ క్రియేట్ చేస్తున్నారని జగన్ మాట్లాడారు. భవానీపురం ఇళ్ల కూల్చివేతలపై సీబీఐ విచారణ జరిపించాలని.. ఫేక్ సొసైటీ క్రియేట్ చేసి పేద ప్రజల ఆస్తులపై ఎలా కన్నేశారో తేలాలని వైఎస్ జగన్ కోరారు.

## ఐదేళ్లలో 5 బిలియన్ డాలర్లు

అమ్మాన్: భారత్–జోర్డాన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం రెండు రెట్లు వృద్ధి చెందాలని, రాబోయే ఐదేళ్లలో 5 బిలియన్ డాలర్లకు చేరుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. భారత్‌లో ఆర్థిక అభివృద్ధికి అత్యధిక అవకాశాలు ఉన్నాయని, భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని జోర్డాన్ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోదీ మంగళవారం రాజధాని అమ్మాన్‌లో జోర్డాన్ రాజు అబ్దుల్లా%-%2, యువరాజు అల్ హుస్సేన్‌తో కలిసి బిజినెస్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా పరుగులు తీస్తోందని చెప్పారు. త్వరలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. దేశంలో వ్యాపార అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. 140 కోట్ల మందితో కూడిన వినియోగ మార్కెట్, బలమైన తయారీ కేంద్రాలు, స్థిరమైన, పారదర్శక ప్రభుత్వ విధానాలు భారత్ సొంతమని వెల్లడించారు. ఈ అవకాశాలు అందిపుచ్చుకోవాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.

## సర్పంచులు గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులను డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవల మెరుగుదలపై సర్పంచులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి ప్రపంచంతో పోటీపడే స్థాయిలో నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించినట్లు చెప్పారు. 2047 కల్లా రాష్ట్రంలో ఒక లక్ష 30 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 5 లక్షల 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో మొత్తం 131 గ్రామపంచాయతీలకు గాను 90 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలవడం చరిత్రలో



ఒక మైలురాయిగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు 20 వేల కోట్ల రూపాయలతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, రైతులకు 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా అందజేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌కు ఐఐఎం మంజూరు చేయండి..

(మొదటి పేజీ తరువాయి)జ

ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో, 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎం లు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్ కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు.

# మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే

హైదరాబాద్: ‘ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. మీరు ఐదేళ్ల కోసం గెలిచారు, మిగిలిన సగం కాలం మన ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు చేసుకుంటారు. ఖానాపూర్, షాద్‌నగర్ గడ్డపై మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయం’అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఐకమత్యంతో కలిసి పనిచేయాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణభవన్‌లో ఖానాపూర్, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల కోసం సీఎం స్వయంగా జిల్లాలు తిరుగుతూ ప్రచారం చేయడం చరిత్రలో ఎన్నడూ లేదని విమర్శించారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్, కేసీఆర్ వంటి నాయకులు ఏనాడూ సర్పంచ్ ఎన్నికల కోసం రోడ్ల మీద పడలేదన్నారు. రేవంత్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే విజయోత్సవాల పేరుతో పరోక్ష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అధికార మదం తలకెక్కిందని, ప్రజలు, ప్రజాప్రతినిధులను చంపేస్తామంటూ బరి తెగించి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎవరి బెదిరింపులకు సర్పంచ్‌లు లొంగవద్దని కేటీఆర్ సూచించారు. ‘ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వకపోవడానికి ఈ ఎమ్మెల్యేలు ఎవరు? అవి మీ అబ్బ సొత్తు కాదు.. మీ అత్త సొత్తు కాదు’అన్నారు. రేవంత్‌రెడ్డి ఏమైనా తన భూములు అమ్మి గ్రామాలకు నిధులిస్తు న్నారా అని ప్రశ్నించారు. ప్రజల పైసలతో కడుతున్న ఇళ్లకు అర్హులను ఎంపిక చేసే పూర్తి అధికారం గ్రామ సభలకు, సర్పంచ్‌లకే ఉంటుందన్నారు. ఎవడైనా అడ్డు తగిలితే తాట తీసి లైన్‌లో పెట్టాలని కార్యకర్తలకు తెలిపారు. రెండేళ్లైనా ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయతీలకు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం..ఇప్పుడు ఎలా గ్రామాలకు నిధులు ఇస్తుందని ప్రశ్నించారు. ‘కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావా ల్సిన రూ.3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24% నుంచి 17%కి తగ్గించి హడావుడిగా ఎన్నికలు జరిపిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, జాజుల సురేందర్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఖానాపూర్ ఇన్‌చార్జ్ జాన్సన్‌నాయక్ పాల్గొన్నారు.

## లీకులు ఇచ్చినోళ్లు మెంటల్‌గాళ్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీతో తెలంగాణ ఎంపీల భేటీకి సంబంధించిన వివరాలు బయటకు పొక్కడంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సీరియస్ అయ్యారు. భేటీ వివరాలను లీకు చేసినోళ్లు మెంటల్ గాళ్లు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశ వివరాలను బయటకు చెప్పొద్దని స్వయంగా ప్రధాని మోదీ ఆదేశించినప్పటికీ.. పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఢిల్లీలోని అధికారిక నివాసంలో మంగళవారం కిషన్‌రెడ్డి మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. లీకులు ఇచ్చిన ఎంపీలెవరో మీడియా ప్రతినిధులు చెప్తే.. వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మోదీతో భేటీ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతం గురించి చర్చించామని తెలిపారు. సాధారణంగా ఏ యాజమాన్యమైనా.. సంస్థ ప్రతినిధులతో సమావేశమైనప్పుడు అభివృద్ధి గురించి ఎంత సీరియస్‌గా చర్చిస్తుందో.. తమ భేటీ సైతం అలాగే జరిగిందని ఒక మీడియా సంస్థ పని తీరును ఉదహరిస్తూ చెప్పారు. సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మోదీ సూచించినట్లు తెలిపారు. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితీన్ నబీన్ నియామకంపై స్పందిస్తూ.. సాధారణ కార్యకర్త నుంచి అధ్యక్షుడి స్థాయి వరకు వెళ్లే అవకాశం ఒక్క బీజేపీలోనే ఉంటుందన్నారు. కాగా, 2036 ఒలింపిక్స్‌ను భారత్‌లో నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశంలో సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించేందుకు 792 జిల్లాల్లో ఖేలో ఇండియా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అథ్లెట్ డెవల్‌పమెంట్ ప్రోగ్రామ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను గుర్తించి, ఎనిమిదేళ్ల పాటు శిక్షణ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇందుకోసం ఒక్కో క్రీడాకారుడిపై ఏటా రూ.6.28 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. మేకిన్ ఇండియాలో భాగంగా స్పోర్ట్స్ పరికరాలను తయారు చేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు, వారికి ఆర్థిక సాయం అందించేందుకు ఫిట్ ఇండియా మూమెంట్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. 2014 నుంచి ఇప్పటిదాకా దాదాపు 3,181 కోట్లతో 350 క్రీడా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపట్టామన్నారు.

## రోజ్‌గార్’ బిల్లుపై గరం గరం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా 20 ఏళ్లుగా అమలవుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో.. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ప్రతిఏటా 125 పనిదినాలకు హామీ ఇస్తూ మరో చట్టాన్ని తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్‌సభలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, అజీవికా మిషన్%-%గ్రామీణ(వీబీ–జీ రామ్ జీ) బిల్లు%-%2025ను ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశాయి. చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం పట్ల మండిపడ్డాయి. బిల్లును క్షుణ్ణంగా పరిశీలించాలని, అందుకోసం పార్లమెంటరీ కమిటీకి పంపించాలని డిమాండ్ చేశాయి. చరిత్రాత్మకమైన ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడానికి మోదీ సర్కార్ కుట్రలు చేస్తోందని ఆరోపించాయి. విపక్షాల అభ్యంతరాలను శివరాజ్‌సింగ్ చౌహాన్ కొట్టిపారేశారు. తమ ప్రభుత్వం గాంధీజీ ఆశయాలు, ఆదర్శాలను విశ్వసించడమే కాకుండా త్రికరణ శుద్ధిగా అమలు చేస్తోందని వివరించారు. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ముసాయిదా బిల్లు రాజ్యాంగ విరుద్ధమని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా విమర్శించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిరుపేదలకు ఏడాదికి 100 రోజులపాటు పని దొరుకుతోందని అన్నారు. మోదీ ప్రభుత్వం పేదల ఉపాధి హక్కును దెబ్బతీస్తోందని ధ్వజమెత్తారు.

## రాజకీయ రౌడీలు తయారయ్యారు... జాగ్రత్త!:

(మొదటి పేజీ తరువాయి)

కొత్తగా ఎంపికైన 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామకపత్రాలు అందజేత గట్టిగా సూచించారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ పరేడ్ మైదానంలో కొత్తగా ఎంపికైన 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసిన అనంతరం ఆయన ప్రసంగించారు. నాలుగేళ్లుగా కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న యువతకు న్యాయం చేశామన్నారు. “సంబంధిత నోటిఫికేషన్‌పై వేసిన కేసులను పరిష్కరించి, పారదర్శకంగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిది. నా హయాంలో ఇప్పటివరకు 23 వేలకు పైగా పోలీసు ఉద్యోగాలు, మెగా డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశాం” అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ వివేకానందరెడ్డి హత్య ఉదంతాన్ని గుర్తుచేసుకుంటూ చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. “రాజకీయ ముసుగులో నేరాలు చేసే రాజకీయ రౌడీలు తయారయ్యారు. వివేకా హత్య జరిగిన రోజు, ఆయన గుండెపోటుతో చనిపోయారని మొదట నేను కూడా నమ్మాను. కానీ మధ్యాహ్నానికి అది హత్య అని తెలిసింది. ఘటనా స్థలంలో రక్తపు మరకలు కడిగేశారు. ఈ విషయం స్థానిక సీఐకి తెలిసినా ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వలేదు. ఆ తర్వాత ‘నారాసుర రక్తచరిత్ర’ అంటూ నా చేతికి కత్తిపెట్టి దుష్ప్రచారం చేశారు. ఆ కుట్రను ప్రజలు నమ్మడం వల్లే 2019 ఎన్నికల్లో ఓటమి పాలయ్యాను. ఆ రోజు నేను మరింత అప్రమత్తంగా ఉండి ఉంటే ఓడిపోయేవాడిని కాదు” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు విధి నిర్వహణలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని చంద్రబాబు హితవు పలికారు. గతంలో ఒక పాస్టర్ ప్రమాదంలో మరణిస్తే, దాన్ని ప్రభుత్వ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందని, కానీ సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిజం బయటపడిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో రౌడీయిజం, ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఎంపికైన కానిస్టేబుళ్లకు ఈ నెల 22 నుంచి తొమ్మిది నెలల పాటు శిక్షణ ప్రారంభం కానుంది.



# డెహ్రాడూన్ లో జరుగుతున్న 47వ జాతీయ ప్రజాసంబంధాల సదస్సులో అంతర్జాతీయ ఇంద్రజాలికుడు సామల వేణుకు ఘన సత్కారం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..(వాయిస్ టుడే ప్రతినిధి) :- డెహ్రాడూన్ లో జరుగుతున్న 47వ జాతీయ ప్రజాసంబంధాల సదస్సులో హైదరాబాద్ కు చెందిన అంతర్జాతీయ ఇంద్రజాలికుడు సామల వేణుకు డిసెంబర్ 14 న ఘన సత్కారం జరిగింది. నగరంలోని హెూటల్ ఎమరాల్డ్ జరిగిన ఈ సదస్సులో రాజ్యసభ సభ్యులు నరేష్ భన్సాల్ వేణుకు మ్యాజిక్ ద్వారా ప్రజాసంబంధాలకు ప్రాచుర్యం కల్పించడంలో కృషి చేస్తునందుకు పి. ఆర్.ఎక్సలెన్సీ అవార్డ్ బహుకరించారు. ఈ సభలో ఉత్తరాఖండ్ ముఖ్యమంతి పుష్కర సింగ్ దంజి , సమాచార శాఖ మంత్రి గణేష్ జోషి ప్రజాసంబంధాల జాతీయ అధ్యక్షులు అజిత్ పాటక్ తో పాటు రష్యన్ పిఆర్ కాంగ్రెస్ చైర్మన్ మై ఛాయెల్ మాస్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ రాష్ట్రాల నుంచి ప్రజా సంబంధాల అధికారులు 650 మంది పిఆర్ ప్రొఫెషనల్స్ పాల్గొన్నారు.



## ప్రఖ్యాత భారతీయ జీవిత బీమా ఏజెంటు, తన సేవా దృక్పథం ద్వారా అందరి మన్ననలు పొందిన కౌటికె విఠల్



తన పాలసీదారుల జన్మదినోత్సవాలు ప్రత్యేకంగా జరుపుకోవడం ద్వారా ఒక నూతన ఆదర్శానికి నాంది పలికారు. వాసవి కన్స్ట్రక్షన్స్ అధినేత.ఎర్రం విజయ్ కుమార్. 60వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, కౌటికె విఠల్ వెయ్యి మంది అన్నార్తులకు భోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, “నా విలువైన పాలసీదారులు ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో 100 సంవత్సరాలు జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్మకం ఉంది”అని తెలిపారు. ప్రత్యేక సేవా కార్యక్రమానికి తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్, కలువ సుజాత ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జాతీయ నాయకులు చందా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



## నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్

చేవెళ్ల... డిసెంబర్ 16(వాయిస్ టుడే) చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ వారి నివాసంలో 2వ విడతలో జరిగిన గ్రామంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచి సర్పంచ్ గా నియమితులైన షాబాద్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గుండాల అశోక్ , ఉప సర్పంచ్ దండు రాహుల్ గుప్తా భీమ్ భరత్ నీ మర్యాద పూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ వారిని శాలువాతో సత్కరించిన అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొత్తగా పాలకవర్గం ఏర్పడ్డ తర్వాత సర్పంచ్ గా మీరు బాధ్యతలు చేపట్టిన దగ్గర్నుంచి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని గ్రామాన్ని కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు మాధవ రెడ్డి , షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్ , సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అత్తర్ పాషా, నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు నాసా కిట్లు ప్రదానం

హైదరాబాద్ 15 డిసెంబర్( వాయిస్ టుడే) అమీర్‌పేట 1 బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్ లో విద్యార్థులకు నాసా కిట్లు ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎండీ డాక్టర్ పి వి. నాగమణి (Scientist NRSO ISRO hyderabad) శాస్త్రవేత్త (NRSO) ఎన్ ఆర్ ఎస్ ఓ.. ఇస్రో హైదరాబాద్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే నాసా గురించి తెలియజేయాలని, సాంకేతిక నైపుణ్యం పెంపొందిం చుకోవాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రశాంతి కిరణ్ మాట్లాడుతూ... తమ పాఠశాలలో ఉత్తమ విద్యతో పాటు శాస్త్రీయ అంశాలపై జిజ్ఞాస పెంపొందిస్తామని వెల్లడించారు.డీన్ శ్రీకాంత్ గౌడ్, సీ బ్యాచ్ ఇంచార్జి కళ్యాణి , నాసా ఇంచార్జి శిరీష, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## పాపిరెడ్డి నగర్‌లో విద్యుత్ అధికారుల బస్తీబాటలో పర్యాటక

కూకట్ పల్లి, డిసెంబర్ 15(వాయిస్ టుడే) : శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లో విద్యుత్ అధికారులు మంగళవారం బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా పాపిరెడ్డి నగర్ లోని పలు వీధులలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచె మరియు కేబులింగ్ వంటి వాటిని పరిశీలించారు. ఈ నేపథ్యంలో సమస్యలను వెంటనే పరిష్కారం చేసేలా చర్యలు డివిజన్ పరిధిలో నెలకొన్న విద్యుత్తు సమస్యలను పరిగణలోకి తీసుకుంటామని డీఈ జన ప్రియ, ఏఈ పీరు నాయక్ లు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు ఇతర నాయకులతో కలిసి తిరిగి తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ లు తులసీ రామ్, మణికంఠలతో పాటు సీనియర్ నాయకులు వావిల్ల బుగ్గయ్య, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, శ్రీకాంత్, రాములు, సునీల్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అశాస్త్రీయంగా డివిజన్ల విభజన అభ్యంతరాల వెల్లువ

### డివిజన్ల విభజన కేవలం ఒక వర్గానికి మేలుచేసే విధంగా ఉంది

### మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



కూకట్ పల్లి, డిసెంబర్ 15(వాయిస్ టుడే) : అభ్యంత్రాలు వ్యక్త పరిచేందుకుందు కోసం ఏర్పాటు చేసిన సమావేశం కాదంటూ తప్పులను వేలెత్తి చూపిస్తే మైకులు కట్ చేస్తూ మా గొంతు నొక్కుతూ మా స్వేచ్ఛను హరిస్తూ ప్రవర్తించే సమావేశంగా భావిస్తున్నానంటున్న మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ మహేందర్ మాట్లాడుతూ కేవలం ఒక పార్టీకి, ఒక వర్గానికి సంబంధించి మేలు చేసేందుకే హైదరాబాద్ జీహెచ్ఎంసి డివిజన్ల విభజనలు జరిగినాయా అని మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రశ్నించారు. డివిజన్లలో పునర్విభజన పూర్తిగా హేతుబద్ధం కాదిది ఎంజీఆర్, హెచ్ ఆర్డీ లలో జరగలేదు, ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుసలాములో జరిగినట్లుగా ప్రజలందరూ గమనించాలని, కేవలం ముస్లిం సమాజం ఉన్న డివిజన్లను వారికి అనుకూలంగా మార్చుకుని 15000 నుండి 18 వేల ఓట్లు ఉంటే అది ఒక డివిజన్ గా మార్చారన్నారు. మరి కొన్ని డివిజన్లను సుమారు 50 వేల నుండి 60 వేల ఓటర్లను జమ చేసి డివిజన్ గా మార్చారని, ఇదే రకంగా చేశారని, ఎవరిపై ప్రేమతో బుజ్జగింపు రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ చేసిందో ప్రజలందరికీ తెలపాలన్నారు, ఇలా 15 నుంచి 18 వేలకు ఒక డివిజన్ గా చేస్తే జీహెచ్ఎంసిలో ఎంఐఎం పార్టీ ప్రాబల్యం పెరుగుతుందని, భారతీయ జనతా పార్టీ ప్రాబల్యం తగ్గుతుందని భావించి చేసినట్లుగా అర్థమవుతోందని మహేందర్ అన్నారు. ఎన్ని వేల ఓట్లకు ఒక డివిజన్ ఏర్పాటు చేయాలో కూడా సోయలేని వ్యక్తులు చేసిన కచ్చిత తప్పిదమే ఈ డివిజన్ల పునర్విభజన ఈ ప్రక్రియ పూర్తిగా తప్పులతడక ఎవరికో మేలు చేయబోయి ప్రజలందరికి ఇబ్బందులు కలిగించే ప్రక్రియగా నేను భావిస్తున్నానని, ఈ వివరాలన్నిటిని కౌన్సిల్ సమావేశంలో మేయర్ కు కమిషనర్ కు వివరిస్తుంటే, వినే ఓపిక లేని మేయర్ ఎంఐఎం పార్టీ కార్పొరేటర్ల కనుసన్నల్లో నడుస్తున్న కాంగ్రెస్ పార్టీ మేయర్ నా మైక్ కట్ చేయడం దిక్కుమాలిన చర్యని, సందేహాలు ఉన్నా అభ్యంతరాలు తెలపాలని పెట్టిన సమావేశం తప్పులను ఎత్తి చూపిస్తే మా గొంతు నొక్కే ప్రయత్నం ఇది అంటూ కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు చేస్తున్నాయని అన్నారు, ఈ సమావేశంలో కార్పొరేటర్ మహేందర్ గట్టిగట్టిగా అరుస్తూ ఈ గెజిట్ కు మేము వ్యతిరేకం ఇది తప్పులతడక అంటూ కొందరి రాజకీయ లబ్ధి కోసం ప్రజలందరికీ అన్యాయం చేస్తున్నారంటూ జీహెచ్ఎంసీ గెజిట్ ను చింపివేశారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్, ఎంఐఎం దారు సలాంలో దర్జాగా కూర్చొని తప్పుడు దస్తావేజులుగా మాదిరి చేసినట్లుగా ఈ జీహెచ్ఎంసీ డివిజన్ల బై ఫర్ కేషన్ గెజిట్ ని కూడా చేశారాని ఢంకా బజాయించారని చెప్పారు.



## షాపూర్ నగర్ క్షత్రియ పాట్కర్ ఖత్రి సమాజ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 16(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి రోజువారీ కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం నాయకులు, ప్రజలు వారి సమస్యలను మాజీ ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది..

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం క్షత్రియ పాట్కర్ ఖత్రి సమాజ్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జయరాం, మాజీ కౌన్సిలర్ బొబ్బరంగారావు, కూన రాఘవేందర్ గౌడ్, మోటే శ్రీనివాస్, షాకీర్, తోకల శ్రీను, రవీందర్, శంకర్ గౌడ్, లక్ష్మీనారాయణ, భద్రప్ప, మక్బుల్ బాయ్, వెంకట్ రెడ్డి పాటు పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వారి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 16(వాయిస్ టుడే): పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మున్సిపాలిటీ జంగంపేట లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ వారి ఆలయ వార్షికోత్సవ ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ వారి ఆలయ వార్షిక కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ ఉప సర్పంచులు శంకరప్ప, గోవర్ధన్ రెడ్డి, దుండిగల్ మునిసిపల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు వెంకట్ రెడ్డి, దుర్గయ్య, శ్రీశైలం, మల్లేష్, రవికుమార్, ఆలయ అర్చకులు శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు...



## హైదరాబాద్ ఎచ్ఎంటి జిటిఎం షహీన్ మర్యాదపూర్వకంగా భేటీ అయిన మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 16(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న హైదరాబాద్ ఎచ్ఎంటి కంపెనీ యూనియన్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఎచ్ఎంటి జిటిఎం షహీన్ మరియు ఇతర ఉన్నత అధికారులతో మర్యాదపూర్వకంగా కలిసి కార్మికుల సమస్యల పట్ల చర్చించడం జరిగింది. అనంతరం గత వారంలో మాజీ ఎమ్మెల్యే లోక్ సభ సభ్యులు మల్లు రవి మరియు ఈటెల రాజేందర్ కలిసి కేంద్ర మంత్రివర్యులు కుమారస్వామి కలిసి మన దేశంలో ఉన్న అన్ని ఎచ్ఎంటి కార్మికుల రివైవల్, రిటైర్డ్, ఆన్ రోల్ ఎంప్లాయిస్ బకాయిల గురుంచి చేర్చించిన విషయం జరిగిన వర్కింగ్ కమిటీ మీటింగ్ లో మాజీ ఎమ్మెల్యే తెలియజేయండి జరిగింది..

అనంతరం ఎచ్ఎంటి ఎంప్లాయిస్ ప్లాట్స్ గురించి అతి త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీశైలం, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కేశవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ జీ, జాయింట్ సెక్రెటరీ చారి, ఆర్గనైసింగ్ సెక్రెటరీ రాంబాబు, ట్రెజరర్ శ్రీహరి పాటు కార్మికులు తదితరులు పాల్గొన్నారు..



## ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బోడుప్పల్కు తరలించవద్దని రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి వినతి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బొడుప్పల్ కి తరలించవద్దని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో కలిసి వినతి పత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో పాటు చిలుకానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఉన్నారు.అలాగే కాప్రా సబ్ రిజిస్టర్ కార్యాలయం నూతన భవనం ఏర్పాటు చేయాలని మంత్రి ని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ , బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం 17 డిసెంబరు 2025

## ఆన్‌లైన్ టీచర్ ట్రైనింగ్ కోర్సులు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, డిసెంబర్ 16: తెలంగాణ వ్యాప్తంగా ఉపాధి ఆధారిత ఉపాధ్యాయ శిక్షణ నైపుణ్య కోర్సుల కోసం నేషనల్ స్కిల్ అకాడమీ ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించింది. ఆన్‌లైన్ ఇ-లెర్నింగ్ ద్వారా అందించే మాంటిస్సోరి, ప్రీ-ప్రైమరీ, నర్సరీ మరియు కంప్యూటర్ టీచర్ ట్రైనింగ్ వంటి కోర్సులు ఉన్నాయి. ఇంటర్మీడియట్, డిగ్రీ లేదా పోస్ట్-గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు అర్హులు. ఆన్‌లైన్ శిక్షణ మరియు పరీక్షల తర్వాత, విజయవంతమైన అభ్యర్థులు భారత ప్రభుత్వం ఆమోదించిన సర్టిఫికెట్‌లను అందుకుంటారు మరియు ప్రైవేట్ ప్రీ-స్కూల్స్, ప్లే స్కూల్స్, ఇంటర్నేషనల్ స్కూల్స్ మరియు ప్రైవేట్ స్కూల్స్‌లో ఉపాధి అవకాశాలను పొందుతారు. ఆసక్తిగల అభ్యర్థులు వివరాల కోసం www.nationalskillacademy.inలో దరఖాస్తు చేసుకోవచ్చు లేదా 9505800050ని సంప్రదించవచ్చు.



## రామకృష్ణాపూర్‌లో పులి కలకలం అటవీ శాఖ అధికారుల తనిఖీలు

రామకృష్ణపూర్ డిసెంబర్ 17 (వాయిస్ టుడే): ఆర్కేపి సిహెచ్ పి వర్క్ షాప్ సమీపంలో పులి తిరుగుతున్నట్లు మల్లేష్ అనే వ్యక్తి సమాచారం అందించడంతో మంచిర్యాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రత్నాకర్ రావు, మందమర్రి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సంతోష్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అయితే ఆ ప్రాంతంలో పులి అడుగుజాడలు కనిపించలేదని అధికారులు తెలిపారు. అదేవిధంగా శివాలయం సమీపంలో కూడా పులి కనిపించిందని వాసాల శ్రీకాంత్ (ఆటో డ్రైవర్) సమాచారం ఇచ్చారు. చెన్నూరు నుంచి రామకృష్ణపూర్‌కు వస్తున్న క్రమంలో సాయంత్రం సుమారు ఆరు గంటల సమయంలో పులిని చూసినట్లు ఆయన పేర్కొన్నారు. దీంతో అటవీ శాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని కూడా పరిశీలించగా, అక్కడ కూడా పులి అడుగుజాడలు కనబడలేదని వెల్లడించారు. ఈ ఘటనపై అప్రమత్తంగా ఉన్న అటవీ శాఖ అధికారులు, బుధవారం ఉదయం మరోసారి ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా పరిశీలన చేపడతామని తెలిపారు.



## నూతన సర్పంచిని సత్కరించిన అంబేద్కర్ యువజన సంఘం

పాలేరు, (నాయకన గూడెం) డిసెంబర్ 16 (వాయిస్ టుడే) : నాయకన గూడెం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచి కంచరి సైదమ్మను, వార్డు సభ్యులను అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. గ్రామంలో యువకులంతా కలిసి పండగ వాతావరణంలా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నూతన సర్పంచిని నీ శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరితంగా పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కంచరి సైదమ్మ మాట్లాడుతూ అందరినీ కలుపుకొని గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా పనిచేస్తానని ఎలాంటి వివక్షకు తావు లేకుండా పాలన అందిస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని తెలిపారు. అలాగే తన విజయంలో కీలక పాత్ర పోషించిన యువత ఆశయాల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సహకారంతో గ్రామ అభివృద్ధిపదంలో నడిపిస్తానని అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం గ్రామంలో తొలిసారిగా దళిత బిడ్డ గ్రామ సర్పంచిగా బాధ్యతలు చేపట్టడం సామాజిక న్యాయానికి నిదర్శనమని అది అంబేద్కర్ మనకు ఇచ్చిన ఆయుధమని నాయకన్ గూడెం రాజకీయ చరిత్రలో ఇది కీలక మలుపు అని వ్యాఖ్యానించారు. నూతన సర్పంచికి తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నూతన సర్పంచి కంచరి సైదమ్మ కొండలు, ప్రస్తుత వార్డు నెంబర్ లక్ష్మీ నరసమ్మ, పదవ వార్డు నెంబర్ చిలక బత్తిని రమాదేవి, ఎనిమిదవ వార్డు నెంబర్ కొమ్ము మహేష్, ఉల్లోజు తిరుమలేష్, చిలక బత్తిని నాగరాజు, చిలకబత్తిని మురళీ, చిలకబత్తిని సతీష్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కందుల రాజా,కందుల రమేష్, ఎర్ర చైతన్య, ఎల్లిమల్ల ఉపేందర్, ఉల్లోజు చిన్న లక్ష్మయ్య,ఉల్లోజు పెద్ద లక్ష్మయ్య, చిలకపత్తిని విశ్వనాథం, చిలక బత్తిని నీలమ్మ, లింగంపల్లి అంజయ్య, పాకాల పాటి భాను, ఉల్లోజు దశరథ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి యోగ పోటీలకు కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థి



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 16 : తెలంగాణ స్థాయి అంతర్ జిల్లా యోగాసన పోటీలు ఈ నెల 12,న హైదరాబాద్ రామంతపూర్ లోని ఆరోరా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో వరంగల్ అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ లోని కివి పాఠశాల విద్యార్థులు పథకాలు సాధించారు. అలాగే టి పవన్ కుమార్ అనే విద్యార్థి ఆంధ్రప్రదేశ్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్బంగా బహుమతులు పొందిన విద్యార్థులను, కోచ్ రవితేజను పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ ,ఇతర అధ్యాపక బృందం తోటి విద్యార్థినీ విద్యార్థులు వారికీ అభినందనలు తెలిపారు.

# షాహీ ఎక్స్పోర్ట్ గార్మెంట్స్ లిమిటెడ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలి

**మహిళా కార్మికులు, ట్రేడ్ యూనియన్ సంఘాలు సంయుక్తంగా జాయింట్ లేబర్ కమిషనర్ కు వినతి,చర్చలు**

**కార్మిక చట్టాల ప్రకారం షాహీ యాజమాన్యం నడుచుకోవాలన్న జాయింట్ కమిషనర్**

**చర్చల నుండి అర్ధాంతరంగా వెళ్లిపోయిన కంపెనీ జీఎం**



నాచారం (వాయిస్ టుడే): నాచారం పారిశ్రామికవాడలోని షాహీ ఎక్స్పోర్ట్ గార్మెంట్స్ లిమిటెడ్ కార్మికులు గత 9 రోజులుగా నిరవధిక పోరాటం చేస్తున్నారు. ఈ రోజు మహిళా కార్మికులు, ట్రేడ్ యూనియన్ సంఘాలు సంయుక్తంగా ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న కార్మిక సంక్షేమ భవన్ లో జాయింట్ లేబర్ కమిషనర్ శ్యామ్ సుందర్ రెడ్డికు వినతి పత్రం అందజేశారు. లేబర్ కమిషనర్ సమక్షంలో కార్మికులు, యాజమాన్యం చర్చలు జరిగాయి. చర్చల్లో కంపెనీ ఎండీ ద్వారా జీతభత్యాలను పెంపుదలకు సంబంధించి మాట్లాడమని జాయింట్ కమిషనర్ జీఎం మురళికి చెప్పగా, జీఎం అర్ధాంతరంగా చెప్పకుండా వెళ్లిపోవడాన్ని జాయింట్ కమిషనర్ తీవ్రంగా పరిగణించి, నోటీసును పంపిస్తూ మరల రేపు మధ్యాహ్నం 3గంటలకు జాయింట్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ నేతలు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని, కార్మికులకు నెలకు 16వేల రూపాయలు ఇవ్వాలి. (GO.ను అధిగమించి కొంతమంది కార్మికులకు, సూపర్ వైజర్స్ లకు 30వేలు చెల్లిస్తున్నారు. జీతాల చెల్లింపులో వివక్ష తొలగించాలని, చట్ట ప్రకారం రావలసిన సెలవులు ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలని, చట్ట ప్రకారం ప్రతి రోజు TEA, భోజన విరామ సమయాలను అమలు చేయాలని, ఒకరోజు సెలవు పెడితే రూ.800/- లు కటింగ్ చేసే పద్ధతిని ఆపాలని, చట్ట ప్రకారం కంపెనీ లాభాల్లో వాటాగా 20 శాతం బోనస్ చెల్లించాలని, సమ్మె చేసిన కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని.సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని, రక్షణ చర్యలు చేపట్టాలని. యూనిఫామ్, షూ ఇవ్వాలని, క్యాంటీన్ సౌకర్యం కల్పించాలనే ప్రధాన డిమాండ్లతో అధికారులను కలిసారన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, వేతన పెంపు కోసం, మౌలిక వసతుల కోసం చేస్తున్న సమ్మెను యాజమాన్యం గౌరవించాలని వారు డిమాండ్ చేశారు. ఈ చర్చల్లో ఉప్పల్ శాసన సభ్యులు లక్ష్మారెడ్డి, ఏఐటీయూసీ,సీఐటీయూ, ఐఎన్టీయూసీ, ఐఎఫ్టీయూ, టీయూసీఐ రాష్ట్ర నేతలు వివిఎస్. బోస్, బాల్ రాజ్, చుక్క రాములు, భాస్కర్,విజయ్ కుమార్, కె. ధర్మేంద్ర,గణేష్, శ్రీనివాస్, ప్రదీప్, రవి లతో పాటు 25మంది మహిళ కార్మికుల బృందం పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతీ శిశు మందిర్ 1995 ఎస్.ఎస్.సీ. బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**30 ఏళ్ల తర్వాత ఆత్మీయ కలయిక**

**ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న స్నేహితులు**

**ఒకరినొకరి ఆప్యాయంగా పలకరింపు**

**యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న వైనం**



హైదరాబాద్, డిసెంబర్ 16: శ్రీ సరస్వతీ శిశు మందిర్ పూర్వ విద్యార్థులు 30 ఏళ్ల అనంతరం అందరూ ఒకే చోట కలుసుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో చిన్నప్పుడు చేసిన చిలిపి పనులు, మధుర జ్ఞాపకాలు, ఈలలు, కేకలతో, పాఠశాలలో ఒకరినొకరు, 30 ఏళ్ల తర్వాత, ఒక్కసారిగా, చూడగానే, ఎంతో ఆత్మీయంగా, పలకరించుకుంటూ, నన్ను గుర్తుపట్టావా? నా పేరేంటి?, మా ఇంటి పేరేంటి,? ఆ రోజుల్లో నువ్వు నన్ను ఏ విధంగా పిలిచే వాడివి,? అంటూ నవ్వుతూ, పలకరించుకుంటూ, తరగతి గదులను, గుర్తు చేసుకుంటూ, ఆప్యాయంగా, సెల్ఫీ ఫోటోలు, గ్రూప్ ఫోటోలు, ఇండిజువల్ ఫోటోలు, దిగి, తమ, సంబంధించిన ఏర్పాటు చేసుకున్న వాట్సాప్ లో, షేరింగ్ చేయడంతో పాటు, వాట్సాప్ డీపీలో కూడా, తమ స్నేహితుల గ్రూప్ ఫోటోలను, పెట్టుకొని ఎంతో ఆనందంతో మురిసిపోయారు. ఇదంతా.. కందికల్ గేట్ చిత్తగుప్త దేవాలయం ఆవరణంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ లో జరిగిన పూర్వ విద్యార్థుల హితైసుల మహా సమ్మేళనం కార్యక్రమంలో చోటు చేసుకుంది. గత 73 సంవత్సరాలుగా సరస్వతి విద్యా మందిరాలు సాంస్కృతి సాంప్రదాయాలతో కూడిన మెరుగైన విద్యానందిస్తున్నాయి. ఈ పాఠశాలలో చదువుకున్న, 1995 ఎస్ఎస్సీ పూర్వ విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే జర్నలిస్టులుగా, ప్రజలకు సేవ చేసే రాజకీయ నాయకులుగా, సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా, వ్యాపారవేతలుగా, విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలుగా చేస్తూ, తమ చదువుకున్న పాఠశాల కీర్తి ప్రతిష్టలను, మరింత ఇమ్మడింప చేశారని, అందుకు, ఈ పూర్వ విద్యార్థుల కలయికనే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా, ఆనాడు తమకు విలువలతో కూడిన చదువులు చెప్పిన ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, ఇతర ఉపాధ్యాయులను, ఘనంగా సత్కరించి, వాళ్లకు పాదాభివందలు చేసి, వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటోలు, సెల్ఫీ ఫోటోలు దిగారు. అనంతరం డీజే పాటలకు నృత్యాలు చేస్తూ తమ ఆనందాన్ని మరింత వ్యక్తం చేశారు. 30 ఏళ్ల తర్వాత ఇలా ఒకేరోజు ఇంతమంది కలుసుకోవడం అనేది తాము నమ్మలేకపోయామని పలువురు పూర విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు.. లక్ష్మణ్, బి శ్రీనివాస్, జి శ్రీనివాస్, కే అమర్నాథ్, ఈ. శ్రీధర్ రెడ్డి, ఏం. శివకుమార్, సురేందర్ యాదవ్, చంద్రకాంత్ రెడ్డి, సంజయ్ గౌడ్, బి శ్రీనివాస్, వీరేశం, దినేష్ పాండే, ప్రవీణ్, మధు, సాయిరాం, వెంకటరమణ, వి. అనిత రెడ్డి, సి ప్రియ, జి మాధవి, ఎల్ స్వప్న, ప్రసన్న, షీలా, ఎం. వందన, డి,వి,టి. సరిత, భబిత, బి. సప్న జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు వినతికి సానుకూల స్పందన

**ఖమ్మం ఆర్వోబీకి గ్రీన్ సిగ్నల్**

**ఖమ్మం నగర రైల్వే మధ్య గేట్ వద్ద ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి కేంద్ర అనుమతి**

**రాష్ట్ర ప్రభుత్వం భూమి బదలాయించగానే పనులు ప్రారంభం: దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ**



ఖమ్మం : ఖమ్మం నగరంలోని రైల్వే మధ్య గేట్ వద్ద ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబీ) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం అవసరమైన భూమిని రైల్వే శాఖకు బదలాయించిన వెంటనే ఆర్వోబీ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని దక్షిణ మధ్య రైల్వే (ఏస్సీఆర్) జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ తెలిపారు. ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గత నెలలో ఏస్సీఆర్ జనరల్ మేనేజర్‌ను కలిసి ఆర్వోబీ నిర్మాణ అవసరాన్ని వివరించి వినతిపత్రం అందజేశారు. ఎంపీ వద్దిరాజు వినతిపై సానుకూలంగా స్పందించిన శ్రీవాస్తవ, ఖమ్మం - పందిళ్ళపల్లి మధ్య 104వ లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీని పూర్తిగా రైల్వే శాఖ నిధులతో నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన భూమిని త్వరితగతిన రైల్వే శాఖకు అప్పగించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఎంపీకి రాసిన లేఖలో పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం భూమి బదలాయించిన వెంటనే ఆర్వోబీ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు రాసిన ప్రత్యుత్తరంలో వివరించారు. సమాచారం లభిస్తే వెంటనే అటవీ శాఖకు తెలియజేయాలని అధికారులు సూచించారు.

## మానవతా సహృదయంతో ఎల్ ఐ సి చీఫ్ అడ్వైజర్ కౌటిక్ విట్టల్ అన్న ప్రసాద వితరణ

హైద్రాబాద్ (వాయిస్ టుడే ):ప్రతి ఒక్కరు మానవతా మానవతా సహృదయం తో అన్న ప్రసాద వితరణసహృదయం తో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టాలని ఎల్ ఐ సి చీఫ్ అడ్వైజర్ కౌటిక్ విట్టల్ అన్నారు. మంగళవారం తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత కుమారుడు పృధ్వి, మనుమడు రియాన్ష్ ఇద్దరి పుట్టినరోజు సందర్భంగా, అలాగే కౌటిక్ వాసవి కన్స్ట్రక్షన్స్ అధినేత యర్రం విజయ్ కుమార్ 61 వ పుట్టినరోజు సందర్భంగా బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ లో కౌటిక్ విట్టల్ 2000 మందికి అన్న సంతర్పణ చేశారు.ఈ సందర్బంగా విట్టల్ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి భరోసా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఎల్ ఐ సి పాలసీ చేయాలని కోరారు. నేను నా పాలసీ దారుల జన్మదినం సందర్బంగా ఈ అన్న సంతర్పణ కార్యక్రమం చేపట్టాన్నని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలువ సుజాత మాట్లాడుతూ విటల్ తన పాలసీదారుల పట్ల చూపించే నిబద్ధత సేవా తత్పరత ను ఇతరులు ఆదర్శప్రాయంగాతీస్సుకోవాలాన్ని ఆమె తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం కిషోర్ గుప్తా, అడ్వొకెట్ మడుపల్లి రవి, కర్నాటి వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.





# సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు





చిగురుమామిడి, డిసెంబర్ 16 (వాయిస్ టుడే): మండల పరిధిలోని సుందరగిరి గ్రామంలో కొలువై ఉన్న సుప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు మంగళవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ధనుర్మాస ఆరంభాన్ని పురస్కరించుకొని ఆలయంలో సంప్రదాయబద్ధంగా నెలగంట మోగించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఆలయ అర్చకులు శేషం శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో ప్రత్యేక పూజలు, ఆచారాలు నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాలు జనవరి 14 (మకర సంక్రాంతి) వరకు కొనసాగనున్నట్లు అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి, తొలి తిరుప్పావై పాశురాన్ని భక్తులకు వినిపించారు. ఈ భగవత్ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి అనుగ్రహానికి పాత్రులయ్యారు.

**ధనుర్మాసం విశిష్టత:** కార్తీక, శ్రావణ మాసాల మాదిరిగానే ధనుర్మాసం కూడా అత్యంత పవిత్రమైన మాసంగా భావించబడుతుంది. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించడంతో ఈ మాసం ప్రారంభమవుతుంది. ఆదిత్యుడు మకర రాశిలోకి ప్రవేశించే వరకు, అంటే భోగి వరకు ధనుర్మాసం కొనసాగుతుంది.

ఈ మాసంలో శ్రీమహావిష్ణువు "మధుసూదనుడు" అనే నామంతో పూజలందుకుంటాడు. దేశవ్యాప్తంగా వైష్ణవ ఆలయాల్లో ఈ నెల మొత్తం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో సుప్రభాతానికి బదులుగా గోదాదేవి రచించిన తిరుప్పావై పాశురాల పఠనం జరుగుతుంది. అలాగే సహస్రనామ అర్చనలో తులసికి బదులు బిల్వ పత్రాలతో పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఆండాళ్ అమ్మవారి పూజ, గోదాదేవి కళ్యాణం వంటి ద్రావిడ సంప్రదాయాలు ఈ మాసంలో విశేషంగా పాటిస్తారు.

ఈ మాసంలో శుభకార్యాలు నిర్వహించరు కాబట్టి దీనిని "శూన్య మాసం" అని కూడా పిలుస్తారు. అయితే ఈ సమయంలో శ్రీహరితో పాటు సూర్యదేవుని పూజ చేయడం వల్ల శుభఫలితాలు లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయి.

**ధనుర్మాసంలో ఆచరించాల్సిన విధులు:**

ధనుర్మాసం నెలరోజుల పాటు వైష్ణవ ఆలయాల్లో ప్రతిరోజూ తిరుప్పావై పాశురాల గానం జరుగుతుంది. మొదటి పక్షం రోజులు విష్ణుమూర్తికి నైవేద్యంగా పులగం లేదా చక్కెర పొంగలి, చివరి పక్షంలో దద్దోజనం సమర్పిస్తారు. ఈ మాసంలో ప్రతిరోజూ తెల్లవారుజామున ఇంటి ముందు కల్లాపి చల్లి అందమైన ముగ్గులు వేసి మధ్యలో గొబ్బిళ్లు ఉంచడం శుభప్రదమని విశ్వాసం. ఇలా చేయడం వల్ల పెళ్లికాని యువతులకు మంచి వరుడు లభిస్తాడని, వివాహిత స్త్రీలు నిండు నూరేళ్లు సౌభాగ్యంతో ఉంటారని పెద్దలు చెబుతున్నారు.

అలాగే ఈ మాసమంతా విష్ణు సహస్రనామ జపం, విష్ణు గాథల శ్రవణం చేయడం వల్ల సకల శుభాలు కలుగుతాయని అర్చకులు పేర్కొన్నారు. కావున ఇట్టి దైవ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నారు.

ఈ ధనుర్మాస ఉత్సవ కార్యక్రమంలో శేషం నరసింహాచార్యులు, బొల్లి శ్రీనివాస్ స్వామి, బుల్లి రంజిత్ స్వామి, పెసరి సంతోష్ స్వామి, పెసరి హర్షవర్ధన్ స్వామి, బద్దం మధు స్వామి, బాకం సదానందం, సిలుమోజు విష్ణు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బద్దిపోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 16 : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అను బంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ అమ్మ వారి ఆలయం లో అమ్మవారికి ప్రీతికరమైన రోజు సందర్భంగా భక్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. ముందు రోజు భక్తులు భీమేశ్వర స్వామి దర్శనం చేసుకుని, ప్రత్యేకంగా అమ్మ వారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. పట్నాలు, కలుబెల్లం శాఖలు వంటి వివిధ ముక్కులు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడేందుకు ఆలయ ఈవో రమాదేవి స్వయంగా ఆలయాన్ని సందర్శించి, భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన ప్రదేశాలను పరిశీలించి, భక్తులకు ఎలాంటి అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచనలు అందించారు.





# మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు: సీపీ గౌష్ ఆలం

జమ్మికుంట డిసెంబర్ 16 (వాయిస్ టుడే): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 17, 2025న జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు. ఎన్నికల వివరాలు:

**మూడవదశ మండలాలు (5):** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ మరియు వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధి.

**గ్రామ పంచాయతీలు: 111**

**మొత్తం పోలింగ్ కేంద్రాలు: 1034**

ముఖ్య భద్రతాంశాలు: ప్రతీ మండలానికి ఒక ఏసీపీ అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసీపీ లను సైతం కేటాయించామని తెలిపారు.

సున్నిత/సమస్యాత్మక కేంద్రాలు: గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.

బలగాల మోహరింపు: ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.

స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్: ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.

పోలింగ్ కేంద్రం నిబంధనలు: పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.

**పోలీస్ సిబ్బంది కేటాయింపు**

మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178హెూంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు.

**కమ్యూనికేషన్ & నిఘా:**

సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.

నిషేధాజ్ఞలు: శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (BNSS) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:**

ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు. సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసిన జంగం అంజయ్య

బోయినపల్లి (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 16 : బోయినపల్లి మండలం పరిధిలో ఆదివారం నిర్వహించిన స్థానిక సంస్థల సాధరన రెండో విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గా పోటీ చేసిన జంగం అంజయ్య ప్రత్యర్థి అభ్యర్థులపై స్పష్టమైన మెజారిటీతో సర్పంచ్ గా విజయం సాధించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను నూతన వార్డు మెంబర్ లతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అంజయ్య తో పాటు వార్డు సభ్యుల ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## చివరి దఫా పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**

జమ్మికుంట డిసెంబర్ 16 (వాయిస్ టుడే): మూడవ(చివరి)విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 17న చివరి విడత పోలింగ్ జరగనుంది. జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్, వీణవంక, వి.సైదాపూర్ మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. హుజురాబాద్ మండలానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జమ్మికుంట మండలానికి సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఇల్లందకుంట మండలానికి సంబంధించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఫంక్షన్ హాల్ లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. చివరి దశ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ రమేష్ బాబు మరియు తదితర అధికారులు ఉన్నారు.

## 3 విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

**ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 16: రాజన్న సిరిసిల్ల జిల్లా లోని మూడో విడత పోలింగ్ లో ఎలాంటి అవాంఛ నీయ ఘటనలు జరగకుండా,ప్రశాంత వాతావరణం లో పారదర్శకంగా పోలింగ్, ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా 730 పోలీస్ సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. ఈ సందర్భంగా ముస్తాబద్ , ఎల్లారెడ్డిపేట, గంబిరావుపేట, పోలీస్ స్టేషన్ల లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది కి జిల్లా ఎస్పీ ఎన్నికల విధుల పై దిశానిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రూట్ మొబైల్స్: 33 జోనల్ టీమ్స్ : 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో),క్విక్ రియాక్షన్ టీమ్స్ : 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 ఏర్పాటు చేసి మొత్తం 730 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని,రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం.నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం,గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, సభలు,బైక్ ర్యాలీలు,డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు.ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.ప్రజా స్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.

# మూడో ఫేజ్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్.**

**వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పరిశీలన**



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 16: రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ ఎన్నికల్లో అర్హులందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఎల్లా రెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల్లో మూడో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వీర్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించి, అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట జూనియర్ కళాశాల ఆవరణలో ఇంచార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట, గంభీ రావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల్లో ఈ నెల 17 వ తేదీన బుధవారం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు 80, వార్డుల్లో 551 స్థానాలకు ఎన్నికలు నిర్వహించ నున్నామని వెల్లడించారు. ఎన్నికలకు నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 914 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు 1,244 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందని తెలిపారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ టీంలు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఇప్పటికే పలుమార్లు శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరి చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలిం చాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉదయం 07.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు పోలింగ్ ఉంటుం దని వివరించారు. మధ్యాహ్నం 02.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుం దని వివరించారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.



## జాతీయ సాఫ్ట్ టెన్నిస్ క్రీడాకారులను ఘనంగా సన్మానించిన శాప్ చైర్మన్ రవి నాయుడు

**క్రీడాకారుల కృషి, పట్టుదల, నిబద్ధత వల్లే విజయాలు సాధ్యం**

**యువ క్రీడాకారుల ప్రతిభను శాప్ ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుంది**

**ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు**

విజయవాడ : ఇటీవలే మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని దివాస్ పట్టణంలో డిసెంబర్ 11 నుంచి 14 వరకు నిర్వహించిన 69వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాకారులు అద్భుత ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఈ పోటీల్లో అండర్-14 బాలికల వ్యక్తిగత సింగిల్స్ విభాగంలో ఏ.ఎస్. వైశాలి రజత పతకాన్ని కైవసం చేసుకోగా, అండర్-17 బాలుర వ్యక్తిగత సింగిల్స్ విభాగంలో బి.ఎం.ఎన్.వి. కార్తీక్ కాంస్య పతకాన్ని సాధించారు. వైశాలి, కార్తీక్ ఇద్దరూ కృష్ణాజిల్లా నుండి ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఈ విజయాలు సాధించడం విశేషం. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడలోని శాప్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు క్రీడాకారులను అభినందించి ఘనంగా సత్కరించారు. వారి కృషి, పట్టుదల, నిబద్ధత వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన ప్రశంసించారు. అలాగే రానున్న జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో మరింత మెరుగైన ప్రదర్శన చేసి పతకాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. యువ క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శాప్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ చైర్మన్ దారం నవీన్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శి లావేటి దుర్గారావు, క్రీడా సంఘ ప్రతినిధులు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సింగరేణి సీఎండీగా డి.కృష్ణ భాస్కర్ బాధ్యతల స్వీకరణ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 16: సింగరేణి సంస్థ ప్రస్తుత సీఎండీ ఎన్.బలరామ్ ఏడు సంవత్సరాల డిప్యూటేషన్ అనంతరం మాతృ విభాగానికి తిరిగి వెళుతున్న నేపథ్యంలో సింగరేణికి సీఎండీ (ఎఫ్ఏసీ)గా దేవరకొండ కృష్ణ భాస్కర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఆయన సింగరేణి భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రస్తుత ఛైర్మన్ ఎన్. బలరామ్ నుండి బాధ్యతలను తీసుకున్నారు. ఆయనకు సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు స్వాగతం పలికారు. డి.కృష్ణ భాస్కర్ 2012 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ట్రాన్స్ కో సీఎండీగానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులస్పెషల్ సెక్రటరీగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో ఆయన రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు కలెక్టర్ గా విధులు నిర్వహించారు. తెలంగాణ ఇండస్ట్రీస్ శాఖకు డైరెక్టర్ గానూ, రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక శాఖకు స్పెషల్ సెక్రటరీ గానూ వ్యవహరించారు.

# ఫెర్టిలైజర్ యాప్‌పై అవగాహన కల్పించాలి

**ఆయిల్ పామ్ పంటపై రైతులకు వివరించాలి**

**ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 16 : రాజన్న సిరిసిల్ల జిల్లా లోని రైతులకు ఎరువుల సరఫరా విషయం లో ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన "ఫెర్టిలైజర్ యాప్" పై అవగాహన కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఫెర్టిలైజర్ యాప్ పై అవగాహన, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాల సాధన పై జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లాలోని ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన



ఫెర్టిలైజర్ యాప్ పై జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో ఈ నెల 19 వ తేదీన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ యాప్ ఉన్న ఉపయోగాలను రైతులకు వివరించాలని పేర్కొన్నారు. యాప్ తో రైతులకు ఎరువుల వివరాలు, ఎక్కడ అందుబాటులో ఉందో అనే సమాచారం తెలుస్తుందని, వారికి కేటాయించిన ఎరువులు అందుబాటులో ఉంటాయనే వివరాలు తెలుపాలని సూచించారు. ఎక్కడి నుంచి అయినా రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం వివరాలతో లాగిన్ అయితే వారికి పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ పెరగడం వల్ల రైతులకు అధిక లాభం జరగడంతో పాటు దేశానికి కూడా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ పంట విస్తరణ కోసం ప్రభుత్వం అనేక సబ్సిడీలను అందిస్తుందన్నారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి 6 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు విస్తీర్ణం లక్ష్యమని తెలిపారు. ప్రతి పీఏసీఎస్ వారికి 125 ఎకరాలు, ఉద్యానవన శాఖ అధికారులకు వంద ఎకరాలు, ఏఓలకు 20 ఎకరాలు, ఏఈవోలకు 10 ఎకరాల చొప్పున లక్ష్యం నిర్ణయించామని వివరించారు.ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల రిజిస్ట్రేషన్, పరిపాలన మంజూరు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి చూపుతున్న రైతుల వద్ద నుంచి మొక్కలు, డ్రిప్ ఏర్పాటుకు రైతుల వాటా డీడీలను సేకరించి సంబంధిత ఏజెన్సీల ద్వారా డ్రిప్ సౌకర్యం సత్వరమే అందేలా చూడాలని, నిర్దేశిత లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు ప్లాంటేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో ఉందని, జిల్లాకు సమీపంలోనే ఉందని, పంట ఉత్పత్తుల విక్రయానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.

## అక్రమం గా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై ఫిర్యాదు




రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 16: రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కేవలం మద్యం పాలసీ మీద నే ఆధారపడి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది. అని స్పష్టంగా కనబడుతున్నది. వైన్ షాప్ టెండర్లు 3 లక్షల రూపాయలకు పెంచి విచ్చల విడిగా మద్యం షాపులకు అనుమతులు ఇచ్చి గ్రామ గ్రామాన విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ ఉన్న బెల్టు షాపులకు లిక్కర్ సరఫరా చేస్తున్న వైన్స్ లపై ఎలాంటి చర్యలు లేకపోగా గ్రామా ల్లో పట్టణాల్లో మద్యం దుకాణాలు పుట్ట గొడుగుల్లా పుట్టుకు వచ్చి మద్యం ఏరులై పారుచున్నది. సామాన్య జనం మద్యం మత్తులో పడి తమ జీవితాలు సర్వనాశనం చేసుకుంటున్నా ప్రభుత్వం మాత్రం మద్యం పై వచ్చే ఆదాయం ఆధారం గానే ప్రభుత్వాలు నడుపుటకు ప్రయత్నం చేస్తున్నాయి. వైన్ షాపులకు అనుబంధంగా ఉండే పర్మిట్ రూములు 100 మీటర్ల లోబడి ఉండాలని నిబంధన ను తుంగలో తొక్కి ఒక్కొక్క పర్మిట్ రూమ్ బారు షాపులను తలదన్నేలా విశాలంగా ఉన్నది. నిలబడి మాత్రమే తాగాలి. అన్న నిబంధన ను వ్యాపారులు పక్కన పెట్టి కుర్చీలు బెంచీలు వేసి నాన్ వెజ్ పదార్థాలను విచ్చలవిడిగా సరఫరా చేస్తూ మద్యం ప్రియులను పొద్దంతా పర్మిట్ రూములకే పరిమితం అయ్యేలా వారి జీవితాలను సర్వనాశనం చేస్తూ ఉన్నారు. మద్యం తాగి యువకులు అర్ధాంతరంగా ఆయుషు వదులుతున్నప్పటికీ వారి భార్యలు విధవలుగా మారి వారి పిల్లలు రోడ్డు పాలైన ప్రభుత్వాలు పట్టించు కోకుండా పాలన కొనసాగిస్తూ ఉన్నది. తక్షణమే అధికారులు పర్మిట్ రూముల పై గ్రామ గ్రామాన వాడ వాడలా వెలసిన బెల్ట్ షాపులపై బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నటువంటి మద్యం దుకాణాల పై చర్యలు తీసుకోవాలని బీడీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మచ్చ అనసూర్య డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం,పంతం సుజాత,గడదాస్ లతా, రాజేశం, దేవదాస్,సత్తయ్య పాల్గొన్నారు.

## 22 ఏళ్లకే సర్పంచి



నర్సింహులపేట : మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం స్టేజీలో 22 ఏళ్లకే ఓ మహిళ సర్పంచిగా ఎన్నికయ్యారు. పెద్దనాగారం స్టేజీ గ్రామ శివారు హాజ్యాతండాకు చెందిన భూక్య హరిలాల్ భార్య భూక్య సోనియా కాంగ్రెస్ మద్దతుదారుగా సర్పంచి బరిలో నిలిచారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో గ్రామ శివారు జగ్యాతండాకు చెందిన లూనావత్ విజయపై ఐదు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తక్కువ వయసులో ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రావటం.. సర్పంచిగా విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు.

## చలిమంట కాగుతూ.. నిప్పంటుకొని వృద్ధురాలు

పాల్వంచ: చలిమంట కాగుతూ చీరకు నిప్పంటుకొని తీవ్రగాయాలైన ఓ వృద్ధురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ పరిధిలోని ఎర్రగుంటకు చెందిన బి.సులోచన(65) ఉదయం చలి అధికంగా ఉండటంతో చలిమంట వేసుకొని ఉండగా నిద్రమత్తులో మంటలో పడిపోయింది. ఈ క్రమంలో ఆమె చీరకు నిప్పు అంటుకొని ఛాతి, వీపు భాగంలో తీవ్రంగా కాలింది. దీంతో బాధితురాలు కేకలు వేయటంతో గమనించిన కుంటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించటంతో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కుమారుడు ఫిర్యాదు మేరకు ఎస్సై సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## తొమ్మిదేళ్ల తర్వాత తల్లిదండ్రుల చెంతకు...

మోతె: మతిస్థిమితం కోల్పోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వెళ్లిపోయిన 35 ఏళ్ల వ్యక్తిని తొమ్మిదేళ్ల తర్వాత తల్లిదండ్రుల చెంతకు చేర్చింది అన్నం ఫౌండేషన్. మండలకేంద్రానికి చెందిన దేశబోయిన శ్రీను మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి. దీంతో తల్లిదండ్రులు తొమ్మిదేళ్ల క్రితం అతడిని నార్కట్పల్లి సమీపంలోని ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి నుంచి ఎవరికీ తెలియకుండా పారిపోయి ఎక్కడెక్కడో తిరిగాడు. ఇటీవల ఖమ్మం పట్టణంలో వైరా రోడ్డులో మాసిన దుస్తులు, పెరిగిన జుట్టుతో తిరుగుతుండగా స్థానికులు అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావుకు సమాచారం అందించారు. శ్రీనివాసరావు అతడిని ఆశ్రమానికి తరలించి ఆరా తీయగా మోతె గ్రామమని తండ్రి పేరు తెలిపాడు. మంగళవారం శ్రీనును మోతె పోలీసుస్టేషన్‌కు తరలించి అక్కడే పోలీసుల సమక్షంలో తండ్రి వెంకన్నను పిలిపించి విచారించగా తమ కుమారుడేనని తెలిపారు. దీంతో అతడిని ఇంటికి తీసుకెళ్లి తల్లిదండ్రులకు అన్నం శ్రీనివాసరావు అప్పగించారు. తొమ్మిదేళ్ల తర్వాత ఇంటికొచ్చిన కొడుకును చూసి తల్లి బోరున విలపించడం అక్కడ చేరినవారిని కలచివేసింది. తన కుమారుడిని అప్పగించినందుకు అన్నం ఫౌండేషన్ వారికి తల్లిదండ్రులతో పాటు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐపీఎల్‌లో కరీంనగర్ జిల్లా కుర్రోడు



కరీంనగర్ : జిల్లాకు చెందిన యువ క్రీడాకారుడికి ఐపీఎల్ జట్టులో చోటు లభించింది. 21 ఏళ్ల పేరాల అమన్‌రావును మంగళవారం నిర్వహించిన వేలంలో రూ.30 లక్షలకు రాజస్థాన్ రాయల్స్ జట్టులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఇతను హైదరాబాద్ జట్టు తరఫున అండర్-23 విభాగంలో రంజీ క్రికెట్ టోర్నీలో మ్యాచ్‌లు ఆడుతున్నాడు. ఇటీవల జరిగిన ముస్తాక్ అలీ క్రికెట్ టోర్నమెంట్‌లో 160 స్ట్రైక్ రేట్‌తో రెండు అర్ధ సెంచరీలు చేశాడు. అమన్‌రావు తండ్రి పేరాల మధుసూదన్‌రావు కరీంనగర్ హిందూ క్రికెట్ జట్టులో సభ్యుడిగా కొన్నేళ్ల కిందట జిల్లా స్థాయి క్రికెట్ ఆడారు. అమన్‌రావు తాత పేరాల గోపాల్‌రావు జిల్లా పరిషత్ గత పాలకవర్గంలో వైస్ ఛైర్మన్‌గా సేవలందించారు. వీరి స్వగ్రామం జిల్లాలోని సైదాపూర్ మండలం వెన్నంపల్లి. కొన్నేళ్ల కిందటి నుంచి అమన్‌రావు కుటుంబం హైదరాబాద్‌లో నివాసముంటోంది. యువ క్రీడాకారుడు ఐపీఎల్‌కు ఎంపికవడం పట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మాజీ మేయర్ సునీల్‌రావులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోండి

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**

మక్తల్ పట్టణం: మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సిబ్బందికి సూచించారు. ఊట్కూరులో ఎన్నికల సామగ్రి వితరణ కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ఊట్కూరు, మాగనూరు, మక్తల్, కృష్ణా, నర్వ మండలాల్లో పోలింగ్ కేంద్రాలు ఎక్కువగా ఉన్నందున ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బ్యాలెట్ పత్రాల విషయంలో ఫిర్యాదులు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలన్నారు. 1,52,648 మంది ఓటర్లు ఉన్నారని, పీవో, ఏపీవోలు 2586 మంది, 32 మంది జోనల్ ఆఫీసర్లు, 29 మంది రోడ్ ఆఫీసర్లు ఉన్నారన్నారు. 52 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించి మైక్రో అబ్జర్వర్లను నియమించామన్నారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆయా మండలాల ఎంపీడీవోలు శ్రీనివాస్, విజయలక్ష్మి కిశోర్‌కుమార్, శ్రీనివాస్ వేర్వేరుగా ఇవే వివరాలు వెల్లడించారు.

## చిట్‌ఫండ్ బాధితులకు రూ.3 కోట్ల పంపిణీ

కాజీపేట: స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ కమిషనర్ డాక్టర్ ప్రకాశ్, జిల్లా ఇన్‌స్పెక్టర్ జనరల్ సుభాషిణి ఆదేశాల మేరకు మంగళవారం కనకదుర్గ చిట్‌ఫండ్ కంపెనీ బాధితులు 37 మందికి జిల్లా రిజిస్ట్రార్ బి.ప్రవీణ్, సహాయక రిజిస్ట్రార్ ప్రవళిక రూ.3 కోట్లు పంపిణీ చేశారు. చిట్‌ఫండ్స్ కంపెనీలో చీటీలు వేసినవారికి డబ్బులు తిరిగి చెల్లించకుండా వేధిస్తుండటంతో వారు జిల్లా రిజిస్ట్రార్‌ను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపి చిట్‌ఫండ్ కంపెనీ డిపాజిట్ నుంచి రూ.3 కోట్లను బాధితులకు అందజేశారు. ఈ చిట్‌ఫండ్ కంపెనీతోపాటు అచల, అక్షర, భవిత, శ్రీశుభ నందిని చిట్‌ఫండ్ కంపెనీల బాధితులు సైతం తమను ఆశ్రయిస్తే విచారణ చేపట్టి బాధితులకు డబ్బులు అందించే చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా సహాయక రిజిస్ట్రార్ ప్రవళిక తెలిపారు.